# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

సూర్య వేములవాడ



(వివరాలు 2లో)

కరీంనగర్ సూర్య



పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

సోమవారం 12 ఫిబ్రవరి 2024 | 8 పేజీలు

## నరేంద్ర మోడీ నాయకత్వం దేశానికి ఎంతో అవసరం

### బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్

సూర్య రుద్రంగి



బిజెపి అగ్రనేత భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం దేశానికి ఎంతో అవసరమని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపి బండి సంజయ్ కుమార్ అన్నారు. భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ శనివారం మేడిపల్లిలో ప్రారంభించిన ప్రజాహిత యాత్ర ఆదివారం రుద్రంగి మండల (మిగతా 2లో)



## దొంగతనాలతో హడలెత్తిపోతున్న నగర ప్రజలు



### - కనిపించని పోలీసు నిఘా
### - రాత్రి 12 తర్వాత రోడ్లపై కానరాని పోలీసులు!

సూర్య-గోదావరిఖని

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో దొంగతనాలు పెరిగి పోతున్నాయి. ఎప్పుడు ఎక్కడ దొంగలు రెచ్చిపోతున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. చోరీలకు పాల్పడే ముఠాలు ముందుగానే రెక్కీలు నిర్వహించి.. ఎవరికీ అనుమానం రాకుండా దొంగతనాలకు పాల్పడుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. రామగుండం ప్రాంతంలో పోలీస్ కమిషనరేట్ ఏర్పాటు తర్వాత దొంగతనాలు, దోపిడీలు, నేరాలు, హత్యలు పూర్తిగా తుడుచుక పెట్టుకుపోతాయని భావించిన ప్రజలకు నిరాశే మిగులుతూ వస్తోంది. గత ప్రభుత్వ హయాంలో సమర్థత, ఇతరత్రా అంశాలను పక్కనపెట్టి ఎమ్మెల్యేలు సూచించిన వారికే పోస్టింగ్‌లు ఇవ్వడంతో లా అండ్ ఆర్డర్ తెలంగాణ వ్యాప్తంగా దెబ్బతిందనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఆ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలకు, ఇతర ప్రజాప్రతినిధులకు సేవ చేయడానికి పోలీసులు ఉన్నారా అనే విధంగా కొంత మంది అధికారులు ప్రవర్తించడం అప్పట్లో సోషల్ మీడియాలో గుప్పు మంది. కొత్త ప్రభుత్వం ఏర్పడినప్పటికీ పోలీసులు ఇంకా పాత పద్ధతుల్లోనే అవలంబిస్తున్నారా అనే అనుమానాలు తాజా పరిణామాలు చూస్తే అవుననే చెప్పాల్సిన దుస్థితి. శనివారం ఇక్కడి పారిశ్రామిక ప్రాంతంలోకి ప్రవేశించిన దొంగల ముఠా నిత్యం ప్రజలు, వాహనాలు (మిగతా 2లో)

## నల్గొండ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

### - కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

ఈ నెల 13న నిర్వహించ తలపెట్టిన ఛలో నల్గొండ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. సభ నిర్వహణకు సంబంధించి కరీంనగర్ నియోజకవర్గం నేతలు, కార్యకర్తలతో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ కృష్ణా నదిపై తెలంగాణ ప్రాజెక్టులు, నీటి హక్కులను హరించేదిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర సంస్థ కేఆర్ఎంబికి అధికారాలు అప్పగించడం ద్వారా జరగబోయే దుష్పరిణామాలను ఖండిస్తూ తెలంగాణ సమాజానికి వివరించేందుకు నల్గొండ పట్టణంలో ఈనెల 13న నిర్వహించనున్న భారీ బహిరంగ సభను (మిగతా 2లో)



## అక్రమ ఇసుక వ్యాపారాన్ని సాగనివ్వం

### - నియోజకవర్గ అభివృద్ధికి 50 లక్షల నిధులు
### - ఎమ్మెల్యే కౌశిక్ విమర్శలు సరికావు
### - ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట నర్సింగరావు



సూర్య, హుజురాబాద్



గత ప్రభుత్వ హయాంలో మానేరు, గోదావరి పరిసర ప్రాంతాల్లో అక్రమంగా ఇసుక వ్యాపారం అడ్డగోలుగా నడిచిందని, ఇక నుండి అక్రమ ఇసుక వ్యాపారాలను సాగనివ్వమని ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట నర్సింగరావు అన్నారు. ఆదివారం ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా వచ్చిన వెంకట్ కు ఎన్ఎస్ యుఐ కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున స్వాగతం పలికారు. గజమాలతో వెంకట్, నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబుకు సత్కరించారు. టపాకాయలు కాలుస్తూ నృత్యాలు చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి ప్రణవ్ బాబు, వెంకట్ లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అమరవీరుల స్తూపం వద్ద (మిగతా 2లో)

# అక్రమ ఇసుక వ్యాపారాన్ని సాగనివ్వం

*(మొదటి పేజీ తరువాయి)*

నివాళులు అర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ అధికార పార్టీ నాయకుల ధనదాహంతో ఇంత వరకు అక్రమంగా ఇసుక వ్యాపారం జరిగేదని అన్నారు. అక్రమ ఇసుక వ్యాపారుల లారీల మూలంగా రోడ్లన్నీ ధ్వంసం అయ్యాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అక్రమ ఇసుక వ్యాపారాలను బంద్ చేయించడం జరుగుతుందని అన్నారు. అక్రమ ఇసుక వ్యాపారంపై హుజురాబాద్ ఇంచార్జీ ప్రణవ్ బాబు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వచ్చారని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రణవ్ బాబు సూచనల మేరకు 50 లక్షల రూపాయలను తన నిధుల నుండి కేటాయిస్తానని అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రతిపక్ష



ఎమ్మెల్యే ఉన్నప్పటికీ నిధులు కేటాయిస్తామని ఆయన అన్నారు. 119 నియోజకవర్గాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒకటేనని, ప్రాంతాలన్నీ అభివృద్ధి చెందాలని, మా పార్టీ లక్ష్యం అని అన్నారు. ఈ ప్రాంతం వాడిని కాకపోయినప్పటికీ తనను అభిమానంగా చూసిన ఈ ప్రాంత ప్రజల కార్యకర్తల రుణం తీర్చుకుంటానని ఆయన అన్నారు. ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే హుందాగా మాట్లాడాలని, ఏది పడితే అది మాట్లాడకూడదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా ప్రణవ్ బాబు విజయం కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు. అంతకు ముందు నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ బాబు మాట్లాడుతూ యువకుడైన వెంకట్ కు పార్టీ ఎమ్మెల్సీ ఇచ్చి గౌరవించిందని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం అందరి సహకారం తీసుకొని ముందుకు వెళ్తానని ప్రణవ్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, కిరణ్ కుమార్, కిరణ్ రెడ్డి, అప్పర్, పుష్పలత, రవి, సదానందం, ఆలేటి సుశీల, సునీత, రాజిరెడ్డి, కాజీపేట శ్రీనివాస్, ఎర్ర రవీందర్, అప్పల రఘుపతి, ఖలీద్ హుస్సేన్, స్వర్గం వేణు, ఇప్పలపల్లి చంద్రశేఖర్, ఉప్పు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాలతో హడలెత్తిపోతున్న నగర ప్రజలు

*(మొదటి పేజీ తరువాయి)*

తిరిగే ప్రధాన రోడ్ల కు పక్కనున్న ఏటీఎం సెంటర్లను టార్గెట్ చేసి గ్యాస్ కట్టర్ తో ఏటీఎం మిషన్ ను కోసి రూ.27.75 లక్షల నగదు ఎత్తుకెళ్లడం లో పోలీసుల వైఫల్యం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. ఇప్పటికే రామగుండం నగర ప్రజలకు దొంగలు కంటిమీద కునుకు లేకుండా చేస్తుండడం, తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా దొంగతనాలకు ఎగబడడం చూస్తుంటే ఇక్కడ పూర్తిగా శాంతి భద్రతలు దెబ్బతిన్నాయనేది స్పష్టంగా కనిపిస్తోంది. ఒక దొంగల ముఠా కారులో వచ్చి రెక్కీ నిర్వహించుకొని ఏటీఎంలను టార్గెట్ చేస్తుంటే పోలీసులు, ప్రత్యేక నిఘా విభాగాలు ఏం చేస్తున్నాయంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పోలీసులు చోరీల కేసులపై ఆశించిన స్థాయిలో నిఘా ఉంచకపోవడంతో యథేచ్ఛగా దొంగలు చోరీలకు పాల్పడుతున్నారనే విమర్శలు లేకపోలేదు. చోరీ కేసులు రికవరీ కూడా అంతంతే ఉండటంతో బాధితులు లబోదిబోమంటున్నారు. పోలీసులు కొన్ని ప్రధాన కూడళ్లు, వీధుల్లో మాత్రమే రాత్రి 11 గంటల వరకు గస్తీ నిర్వహిస్తూ ఆ తర్వాత మిన్నకుండిపోతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. రాత్రి 12 గంటల తర్వాత నగరంలోని ప్రధాన రోడ్లపై ఒక్క పోలీసు వాహనం కూడా కానరాకపోవడం చూస్తుంటే పోలీసులు తమ విధులను మరిచి పోయారా అనే అనుమానాలు సైతం ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయాల్లో పోలీసు గస్తీ ఏమాత్రం కానరావడం లేదు. విచిత్రమైన పరిస్థితి ఏంటంటే దొంగతనాలకు సంబంధించిన కేసుల్లో బాధితులు ఫిర్యాదు చేసినా కొందరు పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేస్తే త్వరతిగతిన కేసును పరిష్కారించాల్సి ఉంటుందని కాలయాపన చేస్తుండడం, మరికొందరు పోలీసు అధికారులు తాము వివిధ పనులతో బిజీగా ఉన్నామని చెప్పి తప్పించుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వీటికి తోడు పట్టణంలోని ప్రధాన వ్యాపార కేంద్రమైన లక్ష్మీ నగర్ లోని కొన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు లేకపోవడం ద్వారా నిత్యం ఏదో ఒక షాప్ లో దొంగతనం జరుగుతుందంటూ పలువురు వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నడం కొసమెరుపు.

# అమ్మవారి బట్టలు అభాగ్య వృద్ధులకు పంపిణీ



**సూర్య, చందుర్తి**

అమ్మవారి బట్టలు అభాగ్య వృద్ధులకు చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామ దేవత అయినా రేణుక ఎల్లమ్మ జాతరలో అమ్మవారికి భక్తులు సమర్పించిన చీరలు బట్టలు చందుర్తి ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో నర్సింగాపూర్ గ్రామ గౌడ సంఘం పెద్దల సమక్షంలో యువచైతన్య దీపం ఫౌండేషన్ ద్వార అనాథ అభాగ్యులకు వృద్దులకు యాచకులకు పంపిణీ కొరకు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శేఖర్ సేనాపతికి అందజేయడం జరిగింది దీనుల పట్ల ఇంత మంచి ఆలోచన తొ బట్టలు అందజేసిన గౌడ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారూ ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు మెరుపుల రాజేశం గౌడ్ ఉపాధ్యక్షులు సంపునూరి దేవయ్య గౌడ్ గారు మాజీ ఉప అధ్యక్షులు దశరథం గౌడ్ గౌడ సంఘ సభ్యులు రాజేశం గౌడ్ లస్మయ్య గౌడ్ గుర్రం రాజయ్య గౌడ్ వంగ శంకర్ గౌడ్ మెరుపుల నర్సయ్య గౌడ్ గుర్రం దేవయ్య గౌడ్,బైరగోని దేవయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణానికి హాజరైన సింగిల్ విండో అధ్యక్షులు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం మామిడాల పల్లి గ్రామంలో 12వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భూ నీల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ కళ్యాణానికి సింగిల్ విండో అధ్యక్షులు మావురపు విజయభాస్కర్ రెడ్డి విచ్చేయగా వేదపండితులు నమలికొండ రమణచార్యులు ఘన స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# నిధులు కేటాయించాలని ఎమ్మెల్సీకి వినతి పత్రం

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం జూపాక గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్సీ కోట నుంచి నిధులు కేటాయించాలని కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కు వినతి పత్రం అందజేశారు. మొదటిసారిగా హుజురాబాద్ కు వచ్చిన బల్మూరి వెంకట్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. హుజురాబాద్ – జూపాక ప్రధాన రహదారిపై ఉన్న బ్రిడ్జి నిర్మాణం కోసం, జూపాక బస్టాండ్ నుండి హైస్కూల్ వరకు సిసి రోడ్డు, ఓపెన్ జిమ్, మినీ లైబ్రరీ కోసం నిధులు కేటాయించాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇల్లందుల శ్రీనివాస్, మారేపల్లి ప్రసాద్, హరీష్, శ్యాం ప్రసాద్, చందు, భరత్, గిన్నారపు అక్షయ్, చక్రి, గిన్నారపు మహేందర్ పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

**సూర్య, వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి ఆదివారం దర్శనానికి పోటెత్తారు. సమ్మక్క భక్తులతో పరిసరాలన్నీ సందడిగా మారాయి. ధర్మగుండంలో స్నానాలు చేసిన భక్తులు తెల్లవారుజాము నుండి స్వామివారిని దర్శించుకునేందుకు క్యూ లైన్లలో బారులు తీరారు. గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కోడెమొక్కులు చెల్లించుకున్నారు.ప్రాంగణంలోని పరివార దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. కళాభవన్ లో జరిగిన సత్యనారాయణ స్వామి వ్రతాలు స్వామివారి నిత్య కళ్యాణాల్లో భక్తులు పాల్గొన్నారు. పట్టణంలోని శ్రీ భీమేశ్వర ఆలయం బద్దిపోచమ్మ ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి ఆలయానికి చేరుకున్న భక్తులతో పట్టణంలో పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ అయ్యింది.

# నల్లగొండ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

*(మొదటి పేజీ తరువాయి)*

విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యాచరణను అధినేత వారికి వివరించారు. కరీంనగర్ నియోజకవర్గం నుండి 2000 మందిని తరలిస్తున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో మేయర్ వై సునీల్ రావు, నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, పాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యామ్ సుందర్ రెడ్డి,మాజీ గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్,మాజీ కో ఆప్షన్ సభ్యులు జమీలుద్దీన్, సాబీర్ పాషా, కార్పొరేటర్లు మేచినేని వనజ అశోక్ రావు మాధవి జయశ్రీ, బండారి వేణు, అయిలందర్ యాదవ్ గండ మహేష్, మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ షౌకత్ అలీ, సుంకిశాల సంపత్ రావు, మడికంటి మారుతి తదితరులు ఉన్నారు.

# నరేంద్ర మోడి నాయకత్వంలోని దేశానికి ఎంతో అవసరం

*(మొదటి పేజీ తరువాయి)*

కేంద్రంలో చేరుకుంది. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ ప్రజాహిత యాత్ర రుద్రంగి చేరుకోగానే పార్టీ కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ప్రతి దుకాణం, ఇంటింటికి వెళ్లి మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ బండి సంజయ్ మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాల కాలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో ఏర్పడ్డ ప్రభుత్వం భారతదేశానికి అనేక ఫలితాలు సాధించామన్నారు. భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలపడమే నరేంద్ర మోడీ సంకల్పం అన్నారు. దేశం సుస్థిరంగా ఉండాలంటే మోడీ నాయకత్వం దేశానికి ఎంతో అవసరమన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడి నాయకత్వంలోని బీజేపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, బీజేపీ నాయకులు వికాస్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, నాయకులు అల్లాడి రమేష్, నాంద్యడపు వెంకటేష్, ఎర్రం మహేష్, పడాల గణేష్, బీజేపీ శ్రేణులు, మహిళలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీపీ

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండలంలోని బూజునూర్ గ్రామంలో దుంద్ర అంజలి శ్రీకాంత్ యాదవ్ ల వివాహ మహోత్సవానికి ఎంపీపీ సరిగొమ్ముల పావని వెంకటేష్ దంపతులు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ ఎగ్గటి జగన్, మాజీ ఉప సర్పంచ్ బూసవేన మల్లయ్య,బూర్గుల ఐలయ్య, మచర్ల కిరణ్, హరీష్, అఖిలేష్ , కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బ్లేడుతో గొంతుపై గీరుకొని బెదిరించే ప్రయత్నం చేసిన వ్యక్తి

**- చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలింపు..**

**సూర్య, బోయినపల్లి**

బోయినపల్లి మండలం రామన్నపేట గ్రామానికి చెందిన శ్వేత అను ఆమెకు 2021 సంవత్సరంలో సామా కళాధర్ గ్రామం ముస్కాన్ పేట, ఇల్లంతకుంట మండలం అను అతనితో వివాహం జరిగినది. వీరిద్దరికీ గత సంవత్సరం నర నుండి గొడవలు కాగా శ్వేత విడాకులు కావాలని కళాధర్ ను కోరగా అతను విడాకులు ఇవ్వను అంటూ ఆదివారం ఉదయం 6:30 గంటలకు శ్వేత ఇంటికి వెళ్లి వాళ్లను భయభ్రాంతులకు గురిచేసి చంపుతానని దాడి చేసి, బ్లేడుతో తానే గొంతు కోసుకుంటానని బ్లేడుతో గొంతుపై గీరుకొని బెదిరించే ప్రయత్నం చేయగా గ్రామస్తులు ఆపి పోలీసువారికి సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి వెళ్లి అతన్ని 108 వాహనంలో చికిత్స నిమిత్తం సిరిసిల్ల ఆస్పత్రికి తరలించారు.

# బిజెపి ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది ఒకటి

## - సిఐటియు

**సూర్య హుజురాబాద్**

కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది ఒకటి అని, పేదల పక్షాన కాకుండా కేంద్రం బడా బాబుల వైపు ఉంటుందని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ అన్నారు ఆదివారం హుజురాబాద్ పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద భారత్ బంద్ పోస్టర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ శుక్రవారం రోజున నిర్వహించే భారత్ బంద్ ను విజయవంతం చేయాలని అన్నారు కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు బలహీన వర్గాల సంక్షేమాన్ని మరిచిపోయిందని అన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాల కల్పిస్తామని, నల్లధనం వెనక్కి తీసుకొస్తామని కుటుంబానికి 15 లక్షల పంపిణీ చేస్తామని, చెప్పి



చేయలేదని అన్నారు రైతులకు స్వామినాథన్ సిఫారసులను అమలు చేస్తామని 2014 ఎన్నికల ముందు హామీ ఇచ్చి, గెలిచిన తర్వాత ప్రజలపై పెనుబారాలు మోపుతూ, 44 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్ల్ తీసుకొస్తూ, కార్మిక చట్టాల నిర్వీర్యం చేస్తుందని, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకొని వచ్చిందని అన్నారు,, మోటార్లకు మీటర్లు పెట్టే ప్రయత్నం చేస్తుందని, వ్యవసాయ కూలీలకు గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి, దానిని ఎత్తివేయాలని చూస్తుందని, మరోపక్క ప్రభుత్వ రంగ సంస్థల అన్నింటిని నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ కార్పొరేట్ వ్యక్తులకు కార్చావుకగా అప్పజెప్పితోందని, నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయి ప్రజల కొనుగోలు శక్తి పడిపోయిందని, కొద్ది మంది పెట్టుబడుదారుల ఆస్తులు మాత్రం ఈ మోడీ ప్రభుత్వ హయాంలో, కోటాను, కోట్లకు పెరిగిపోయి, ప్రపంచ కుబేరుల స్థాయికి ఎదిగారని, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న చర్యలకు నిరసనగా జరిగే అఖిల భారత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు, రాచర్ల మల్లేశం, బోయినపల్లి రమాపతిరావు , శనిగరపు కొమురయ్య , రవీందర్ రావు కండే సదయ్య ,కొత్తూరు మల్లయ్య, కదం కిషన్ రావు, కాశిపాక శంకర్ వడ్డూరి లక్ష్మీనారాయణ బాబు, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్

**సూర్య మానకొండూర్**



మానకొండూరులోని గుడ్ న్యూస్ ఇంగ్లీష్ హైస్కూల్లో సూర్య తైక్వాండో అకాడమీ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమము తెలంగాణ స్టేట్ తైక్వాండో అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ అయినటువంటి జి.సంతోష్ యొక్క పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. ఇందులో బాలబాలికలు సుమారు 30 మంది పాల్గొని వారి యొక్క ప్రతిభను కనపరిచి బెల్ట్ లను కైవసం చేసుకున్నారు.ముఖ్యంగా తైక్వాండో అనేది నేటి సమాజంలో బాలికలకు ఆత్మ రక్షణగా ఎంతో ఉపయోగపడుతుంది అని గుడ్ న్యూస్ ఇంగ్లీష్ స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.సంతోష్ , ఎన్.సతీష్ కుమార్, రాచకొండ రాజేందర్ అలాగే పాఠశాల సిబ్బంది పాల్గొన్నారని సూర్య తైక్వాండో కోచ్ పెండ్లి రాజేందర్ తెలిపారు.



## రాష్ట్ర బడ్జెట్ సర్వతోముఖాభివృద్ధికి నిదర్శనం

**- నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యంగా అన్ని వర్గాల ప్రజలను ఆదుకునే విధంగా ఉందని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. మైనారిటీల సంక్షేమం కోసం గత పది సంవత్సరాల్లో ఎన్నడూ కేటాయించని విధంగా అత్యధికంగా 22వందల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నేడు కరీంనగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అఖిల్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి తాజుద్దీన్, జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రావణ్ నాయక్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, కాంగ్రెస్ నాయకులు కమురుద్దీన్, లయాక్ ఖాద్రి, కుర్ర పోచయ్య, ఖాజా ఖాన్, బొబ్బిలి విక్టర్, ఎజ్రా, దన్నా సింగ్, నెల్లి నరేష్, ఫిరోజ్, నయీమ్, అనీఫ్, ఎండి చాంద్ పాషా, అజ్మత్, మహమ్మద్ అమేర్, కీర్తి కుమార్, మెరాజ్, మాసూమ్, బషీర్, సిరాజ్, మహిళా నేతలు షబానా, కవిత, రజిత, మహాలక్ష్మి, జ్యోతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## కర్ణవేదన కార్యక్రమంలో పాల్గొన్న శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీనుబాబు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట ఎక్స్ రోడ్డు కి చెందిన గిరవేణ రాకేష్ యాదవ్-శ్రీలత కూతురు యశస్విని కర్ణవేదన కార్యక్ర మానికి శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అపర భద్రాదిలో ప్రత్యేక పూజలు చేసిన బల్మూరి

**సూర్య, ఇల్లందకుంట**



ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ ఇటీవల ఎమ్మెల్సీ గా ఎన్నికైన సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం లో అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానాన్ని ఆదివారం సందర్శించగా ఆలయ అర్చకులు వంశీధరాచార్యులు, పూర్ణ కుంభం తో ఘన స్వాగతం పలికారు. తదుపరి ఎమ్మెల్సీ స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఇల్లందకుంట రాములవారి ఆశీస్సులతో చిన్న వయసులో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా నాకు అవకాశం దక్కిందని, ఈ అవకాశం నాది కాదని నాతోపాటు గత రెండు సంవత్సరాలుగా నా వెన్నంటే ఉన్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ నాయకులు అందరిది అని, మేమందరం గత ప్రభుత్వ వైఖరి పట్ల చేసిన పోరాటాన్ని చూసి హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్సీగా నాకు అవకాశం ఇచ్చారన్నారు. నేను గత రెండు సంవత్సరాలుగా హుజురాబాద్ నియోజకవర్గం లోని ప్రతి పల్లెకు ప్రతి ఇంటికి తిరిగానని ఇక్కడి సమస్యల పైన నాకు సంపూర్ణ అవగాహన ఉందన్నారు. ముఖ్యంగా శ్రీ సీతారామచంద్ర స్వామి టెంపుల్ అభివృద్ధి కి కృషి చేస్తానని అలాగే నా సోదరుడు ప్రణవ్ కి తోడుగా హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఎటువంటి సమస్య ఉన్న తీరుస్తానని, కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలన్నింటినీ ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తానని మాట ఇచ్చారు. అలాగే ప్రతిపక్ష నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడకుండా నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వీరేశలింగం, పొనగంటి మల్లయ్య, సారంగపాణి, రాజేశ్వరరావు, సదయ్య, ఇంగిలే రామారావు, రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీమత్స్యగిరీంద్ర స్వామి జాతర పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**సూర్య శంకరపట్నం**

శంకరపట్నం మండల పరిధిలోని కొత్తగట్టు గుట్టపై గల శ్రీమత్స్య గిరీంద్ర స్వామి దేవస్థానంలో ఆదివారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జాతర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, శ్రీమత్స్య గిరీంద్రస్వామి మత్స్యగిరీంద్రుడి రూపంలో మండలంలోని కొత్తగట్టు గుట్టపై వెలిశాడని ప్రతి సంవత్సరం శ్రీ మత్స్యగిరీంద్రస్వామి బ్రహ్మోత్స వాలను ప్రభుత్వం, దేవదాయ ధర్మాదాయ శాఖ ఆద్వర్యంలో నిర్వహించడం జరుగు తుందని, ఈ జాతరకు వచ్చే భక్తులకు ఏలాంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా అన్ని వసతులు సమకూర్చాలని ఏవో కు ఇట్టి దేవాలయానికి నూతన ధర్మకర్తల మండలిని దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రభుత్వం నియమించిందని, చైర్మన్ గా గ్రామ మాజీ ఎంపిటిసి ఉప్పుగళ్ల మల్లారెడ్డి కి ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలోచైర్మన్ ఉప్పుగల్లు మల్లారెడ్డి, మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాసు గౌడు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బసవయ్య గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం మామిడాల పల్లి గ్రామంలో 12వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భూ నీల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ కళ్యాణానికి మాజీ సర్పంచ్ బండ సుజాత కిషన్ రెడ్డి తలంబ్రాలు తీసుక రాగా వేదపండితులు నమలికొండ రమణచార్యుల బృందం మంత్రోచ్చారణలతో పాటు దప్పు వాయిద్యాల మధ్య వివాహం వైభవంగా జరిగింది. ఈ కళ్యాణం లో ఎంపీటీసీ రజిత పుల్లా రెడ్డితో పాటు ఎడ్ల లక్ష్మారెడ్డి, రవీందర్ రెడ్డి, ఎస్ఐ మాడ శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు, పలు ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, గ్రామ పెద్దలు, పండితులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామికి ఒడు బియ్యం మొక్కులు చెల్లించుకున్నారు.

## ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కి ఘన సన్మానం

**సూర్య, వీణవంక**

ఎమ్మెల్సీగా బల్మూరి వెంకట్ ఎన్నికై మొదటిసారి నియోజకవర్గానికి రాగా పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. కాగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ సింగాపూర్ లోని తన నివాసానికి ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ రాగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొమ్మిడి రాకేష్ రెడ్డి, వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్యాం సుందర్ రెడ్డి, భగవాన్ రెడ్డి, వీణవంక మండల మాజీ సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, పంజాల సతీష్ గౌడ్, సురేందర్ రెడ్డి, సతీష్, విద్యాసాగర్, శ్రావణ్, మోహన్ రెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, బుర్ర రామకృష్ణ గౌడ్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.



## బిజిగిరి షరీఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్సీ బల్మూరి

**సూర్య, జమ్మికుంట రూరల్**

బిజిగిరి షరీఫ్ దర్గాను తెలంగాణ రాష్ట్ర శాసనమండలి సభ్యులు బల్మూరి వెంకట్ ఆదివారం సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. హజ్రత్ సయ్యద్ ఇంకేషాప్అలీ దర్గాను దర్శించుకొని దర్గాలోని సమాధులకు చాదర్లు సమర్పించారు. మత గురువు మౌలానా యాసీన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కి, మాజీ జెడ్పిటిసి అరుకాల వీరేశలింగం కి, బిజిగిరి షరీఫ్ గ్రామ మాజీ సర్పంచ్ రాచపల్లి సదయ్య కి దర్గా కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో దర్గా ముతవల్లి మొహమ్మద్ అక్బర్ అలీ, దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్, దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం, దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫీక్ హుస్సేన్, దర్గా కమిటీ కార్యదర్శి మొహమ్మద్ జమాల్ అష్రఫ్, దర్గా కమిటీ కోశాధికారి మొహమ్మద్ మహమూద్, దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయీముద్దీన్, సభ్యులు బాబా, తాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ పైపు లీకై మంటలు అంటుకొని వృద్ధురాలు మృతి

**సూర్య హుజురాబాద్ రూరల్**



వంట చేస్తుండగా గ్యాస్ పైప్ లీకేజై మంటలు అంటుకొని వృద్ధురాలు మృతి చెందిన సంఘటన హుజురాబాద్ మండలం జూపాకలో జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. జూపాక గ్రామానికి చెందిన పెద్దోజు నాగమ్మ (75) శనివారం సాయంత్రం వంట చేస్తుండగా గ్యాస్ పైప్ లీకేజై ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని తీవ్రంగా గాయపడగా గమనించిన ఇంటి సమీపంలో ఉండేవారు మంటలను ఆర్పి చికిత్స నిమిత్తం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం కు తరలించి చికిత్స అందిస్తుండగా ఆదివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు వారు తెలిపారు.

# ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీదే

## - జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి

**సూర్య జగిత్యాల టౌన్**

గ్రామీణ ప్రాంతాల్లోని యువత, కూలీలకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో జాతీయ ఉపాధి హామీ పథకాన్ని 2006 లో కె%శీ%ద్రంలో ప్రధాని మన్మోహన్ సింగ్ సారధ్యంలో గల యూపీఏ చైర్పర్సన్ సోనియాగాంధీ కృషితో తీసుకురావడం జరిగిందని, ఆ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను కూడా సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డినాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్, మహిళా కాంగ్రెస్ జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి అన్నారు. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల జగిత్యాల జిల్లా ఆత్మీయ సమ్మేళనం జిల్లా అధ్యక్షులు గడ్డం రమేష్ అధ్యక్షత న ఆదివారం జరుగగా ముఖ్య అతిథిగా విజయలక్ష్మి హాజరై మాట్లాడారు. ఫీల్డ్ అసిస్టెంట్లను గత బి ఆర్ ఎస్ 2019లో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 7651 మందిని 29 నెలలపాటు పక్కన బెట్టడం భాధకారమైనప్పటికి అప్పటి ఎమ్మెల్యే, ప్రస్తుత గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అసెంబ్లీలో మాట్లాడి ప్రత్యేక చొరవతో తీసుకోవడం మూలంగా ఫీల్డ్ అసిస్టెంట్లకు తిరిగి విధుల్లోకి తీసుకోవడం సంతోషకరమన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో మట్టి రోడ్లు ,రోడ్డుకిరువైపుల చెట్లు పెరిగి పల్లెలు పచ్చదనాన్ని



పరుచుకున్నాయనిదీనికి కారణం ఫీల్డ్ అసిస్టెంట్లని విజయలక్ష్మి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అని ముద్రవేసి ఫీల్డ్ అసిస్టెంట్లకు పెస్కెల్ ఇవ్వకుండా ,ఉద్యోగ భద్రత కల్పించకుండా ఇబ్బందులకు గురిచేసిన బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి రాష్ట్రంలో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని గుర్తుచేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని చెప్పిన కేసీఆర్ అది చేయకుండా డిమాండ్ల సాధనకోసం ఉద్యమం చేసే ధర్నా చౌక్ ను ఎత్తివేసి అన్నివర్గాల సంఘాల, ఉద్యోగుల ఉసురు పోసుకున్నారని విమర్శించారు. పట్టణాల్లో పనిచేస్తున్న ఆర్పీలకు 4వేల వేతనం ఉండగా విషయంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని కలువగా అప్పటి ప్రభుత్వం 8వేలకు పెంచగా కానీ జీవన్ రెడ్డి వాటికి అంగీకరించొద్దని చెప్పి10 వేలు చేయించారని చెప్పారు. అలాగే ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు కుడా జీవన్ రెడ్డి పరిష్కరిస్తారని ,రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు సహకారం అందించాలని సూచించారు. హరితహారంలో జగిత్యాల మున్సిపాలిటీ కి హరితమిత్ర అవార్డు వచ్చిందని పట్టణంలో పనిచేసిన సిబ్బంది కారణమని, గ్రామాల్లో హరితహారం మొక్కలకు నీరు పోయి రక్షిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల కృషి మారువలేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని చెబుతూ ,కేంద్రంలో కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తే జిఎస్టీ ఎత్తివేస్తారని విజయలక్ష్మి తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లు ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారమవుతాయని విజయలక్ష్మి పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నo కిషన్ రెడ్డి, ఫీల్డ్ అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు ముదిగొండ శ్యామలయ్య, రాష్ట్ర అధ్యక్షులు గజాభిమకారి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధమ్మని లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆనంద్,రాష్ట్ర కార్యదర్శి సామెంధర్, కరీంనగర్, పెద్దపల్లి,హన్మకొండ జిల్లాల అధ్యక్షులు పత్తేoయాదగిరి, వేల్పుల మల్లన్న, మహేందర్, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం రాజగౌడ్, కోశాధికారి కాసం సంతోష్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ఇరుగురాళ్ల లక్ష్మి, లక్ష్మణ్, ప్రకాష్ , వివిధ జిల్లాల నుండి పెద్ద ఎత్తున ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.




## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం..

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలోని అన్నపూర్ణ థియేటర్ సమీపంలో భీష్మానగర్'కు చెందిన కొండ్ర సాగర్ ఇటీవల వాగు నీటిలో ప్రమాదవశాత్తూ పడి మృతి చెందాడు. మిత్రుడు సాగర్ మృతిని నరేష్ జీర్ణించుకోలేక పోయాడు. చలించిపోయిన నరేష్ మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. మృతుని కుటుంబానికి అతని ప్రాణ స్నేహితుడు బింగి నరేష్-మౌనిక దంపతులు నాలుగు లక్షల యాభై వేలు రూపాయలు ఆర్థిక సాయం, దహన సంస్కారాలు ఇతర ఖర్చులకు మరో నలభై వేలు అందించారు. ఈ సందర్భంగా బింగి నరేష్-మౌనిక దంపతుల సహృదతయకు ఆరుమల్ల హరి (బోర్'వెల్), సూరజ్ శివశంకర్, తొపారపు రవి, ఆరుమళ్ళ నారాయణ, తప్ప లక్ష్మీనారాయణ, సిరికొండ గంగరాజం తదితరులు అభినందించారు.

## సామాజిక సేవకుడు "మున్న" కి డాక్టరేట్ ప్రధానం.

**సూర్య,రాయికల్**



పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ, హిందూ ముస్లింల ఐక్యత కోసం కృషి చేస్తూ ఎందరో మందికి రక్తదానాన్ని అందిస్తూ, ఇతరులతో అందజేస్తూ ఆదర్శంగా నిలిచిన రాయికల్ పట్టణానికి చెందిన సామాజిక సేవకుడు ముస్తాక్ అహ్మద్ మున్న కి ఆల్లూరి కల్చరల్ సోషల్ ఆర్గనైజషన్ వారు సామాజిక సేవకుడి డాక్టరేట్ ను ప్రధానం చేశారు. హైదరాబాద్ రవీంద్ర భారతి లో ఆల్లూరి కల్చరల్ సోషల్ ఆర్గనైజషన్ వారు తెలుగు రాష్ట్రలలో పలు సేవా కార్యక్రమాలు చేయు వారికి అవార్డ్స్ ప్రధానం చెయ్యడం జరిగింది. దీనిలో భాగంగా రాయికల్ పట్టణానికి చెందిన మొహమ్మద్ లాల్ మియా,శమీమ్ సుల్తానా కుమారుడు మహమ్మద్ ముస్తాక్ అహ్మద్ మున్న చేస్తున్న సామాజిక సేవకులకు జాతీయ స్థాయి సేవా కార్యక్రమము లు రక్తదానము,అలాగే రక్తదానం మీద అవగాహన సదస్సులు,అన్న దానము లు నువ్వంటే సేవా కార్యక్రమాలు చేస్తూ, కరోనా లాంటి విపత్కార సమయంలో ఎందరికో ప్లాస్మా దానాలు చేపిస్తూ,కరోనా శవాలా అంత్య క్రియల్లో ప్రధాన పాత్ర పోషిస్తూ అనేక పేద ప్రజలకు అండగా నిలిచాడు.రాయికల్ సోను సుద్ గా మారి ఆదర్శంగా నిలిచి ఇలాంటి కార్యక్రమములు చేస్తున్న సంఘ సేవకుడు ముస్తాక్ అహ్మద్ మున్న కి ఇండియన్ అచీవర్ అవార్డు ప్రధానం చెయ్యడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యులు సముద్రాల వేణుగోపాల చారి,ఆలూరి కల్చరల్ సోషల్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు ఆలూరి విల్సన్,సినీ నటుడు మణి చందన్,నేపథ్య గాయకుడు త్రినాధేశ్వర్ పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు మంత్రి సురేఖకు మున్నూరు కాపుల వినతి.

**సూర్య జగిత్యాల**



తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయమే ప్రధాన వృత్తి గల మున్నూరు కాపుల కోసం మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ మున్నూరు కాపు యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆరే దశరథం,తెలంగాణ మున్నూరు కాపు సంఘం సెక్రెటరీ జెనెరల్ హరి అశోక్ కుమార్ ,వారి సంఘాల ప్రతినిధులు రాష్ట్ర అటవీశాఖ మంత్రి కొండా సురేఖ కు హైదరాబాద్ లో ఆదివారం వినతి పత్రం సమర్పించారు. మున్నూరు కాపులకు వృత్తి పరంగా అవసరాలకు ,యువత అభివృద్ధికి కార్పొరేషన్ అత్యవసరమని, జనాభాలో 40 శాతం పైగా ఉన్న మున్నూరు కాపులకు ప్రభుత్వం చేయూత నివ్వాలని,సామాజిక,ఆర్థిక,అన్ని రంగాల్లో రాణించడానికి మున్నూరు కాపులను బీసీ ఏ గ్రూప్ లో చేర్చాలని ,కార్పొరేషన్ ను త్వరలోనే ఏర్పాటు చేయించాలని,అలాగే త్వరలో ప్రభుత్వం నియమించే నామినేటెడ్ పదవుల్లో మున్నూరు కాపులకు ప్రాధాన్యత ఇవ్వాలని, సమర్థులైన మున్నూరు కాపు లకు రానున్న ఎంపీ ఎన్నికల్లో ప్రాధాన్యత కల్పించేట్లు చూడాలని,బిసి డి గ్రూపు లో ఉన్న మున్నూరు కాపులను బీసీ ఏ గ్రూపు లో చేర్చేందుకు తోడ్పాటు అందించాలని మంత్రి కొండా సురేఖ కు అందించిన వినతిపత్రంలో వారు కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్నూరు కాపులు అన్ని రంగాల్లో రాణించడానికి అవకాశాలు కల్పిస్తారనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్నూరు కాపు యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆరే మహేందర్, నాయకులు చింతల సాయి పటేల్ ,దాది అభిషేక్ పటేల్ ,చిందం మనోహర్ పటేల్,ఆయా సంఘాల వివిధ జిల్లాల ప్రతినిధులు , పాల్గొన్నారు.

## లచ్చయ్య కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్

**సూర్య ఎండపల్లి**



మండలంలో ని గుల్లకోట గ్రామానికి చెందిన వనం లచ్చయ్య ,ఇటివల మృతి చెందగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆదివారం వనం లచ్చయ్య కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి,ఎంపిటిసి సభ్యులు గొల్లపెల్లి శ్రీజ మల్లేశం , మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూసారపు భూమయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బిసగొని సత్యం, గోనె సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల అయ్యప్ప దేవాలయ అధ్యక్షుడిగా అంబటి

**సూర్య,కోరుట్ల టౌన్**



పట్టణంలోని శ్రీ అయ్యప్ప, జ్ఞాన సరస్వతి మాత, శనైశ్చర దేవాలయ కమిటీ అధ్యక్ష పదవికి ఎన్నికలు ఆలయ ఆవరణలో ఆదివారం నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్ష పదవికి అంబటి శ్రీనివాస్, దగ్గుల నర్సయ్యలు పోటీలో ఉండగా, నర్సయ్య పై శ్రీనివాస్ 386ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఆలయ శాశ్వత సభ్యులు 1289మంది ఉండగా, 826మంది సభ్యులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో గెలుపొందిన శ్రీనివాస్ కు ఎన్నికల అధికారులు పోతని ప్రవీణ్ కుమార్, ఆకుల రాజేష్, ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షుడు చిదురాల నారాయణలు ధ్రువీకరణ ప్రత్రాన్ని అందజేశారు. అనంతరం అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ రెండవసారి తనని గెలిపించిన ఆలయ శాశ్వత సభ్యులకు అన్ని నిలయాల గురు స్వాములకు ప్రజాప్రతినిధులకు, పాత్రికేయ, ఎలక్ట్రానిక్ మీడియా, మిత్ర బృందానికి కృతజ్ఞతలు పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు.

## ఛత్తీస్ ఘడ్ పోలీసుల అదుపులో జిల్లా వాసి

### - కిడ్నాప్ జరిగినట్టు వదంతులు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన పౌర హక్కుల సంఘం నాయకుడు పోగుల రాజేశంను ఆదివారం ఉదయం రెండు స్కార్పియో వాహనాలలో వచ్చిన గుర్తు తెలియని వ్యక్తులు తీసుకువెళ్లారు. అయితే కిడ్నాప్ గా భావించిన కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక పోలీసులను ఆశ్రయించగా అసలు నిజం తెలిసింది. 2023లో నమోదైన ఓ కేసు విషయంలో ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం దంతెవాడ జిల్లా గింతం పోలీసులు రాజేశం ను అరెస్ట్ చేసి తీసుకెళ్లినట్లుగా స్థానిక పోలీసులు వివరాలు వెల్లడించారు. ఈ విషయమై చత్తీస్గడ్ పోలీసులు ముందుగానే లోకల్ పోలీస్ అధికారులకు సమాచారం ఇచ్చినట్లుగా జగిత్యాల రూరల్ పోలీసులు తెలిపారు. అయితే అరెస్టు చేసేందుకు వీఐపీల తరహాలో రెండు కార్లలో రావడం అడ్డుకున్న కుటుంబ సభ్యులని పక్కకు నెట్టి వేసినట్లుగా రాజేశం భార్య ఆరోపించింది. దాంతో వచ్చిన వారు కిడ్నాప్ చేసేందుకు వచ్చారేమో అన్న విషయం స్థానికంగా కలకలం రేపింది.

## ఉరి వేసుకుని యువకుని ఆత్మహత్య

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలో ని రాం బజార్ కు చెందిన మంతెన అక్షయ్ (23) అనే యువకుడు ఆదివారం తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. యువకుడి ఆత్మహత్య చూసి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.ఘటన స్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అయితే జిల్లాలో యువకుల వరుస ఆత్మహత్యలు ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి.

## త్రిశక్తి మాత దేవాలయంలో రాజశ్యామల సమేత చండీ హెూమం

**సూర్య,కోరుట్ల టౌన్.**

కోరుట్ల పట్టణంలోని గణేశ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ త్రిశక్తి మాత దేవాలయంలో ఆదివారం రోజున రాజశ్యామల నవరాత్రి ఉత్సవ సందర్భంగా ఆలయంలో సామూహిక రాజశ్యామల సమేత చండీ హెూమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ హెూమ కార్యక్రమంలో 50 మంది జంటలు పాల్గొన్నారు. హెూమం అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గ మండలి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్, కోశాధికారి ఆడువాల ప్రభాకర్, సభ్యులు విజయ్, కార్తీక్, ఆలయ అర్చకులు పాలెపు శివ, రోహిత్ పాండే మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# విజ్ఞాన యాత్రలో ప్రభుత్వ పాఠశాల పిల్లలు.

## - ప్రాచీన కట్టడాలు, పల్లె ప్రకృతి వనాల సందర్శన

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

పాఠ్యపుస్తకాలే కాకుండా ప్రకృతిలోకి వెళ్లి, వివిధ ప్రదేశాలను పరిశీలించి అనేక విషయాలు నేర్చుకోవచ్చని విద్యావేత్తలు చెబుతున్నారు. అందుకే వారు ప్రకృతిలోకి వెళ్లి నేర్చుకోమంటున్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన బాల, బాలికలు ఆదివారం విజ్ఞాన, విహార యాత్రలకు వెళ్లారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం (ధర్మాబాద్) లోని చారిత్రక నేపథ్యం కలిగిన పురాతన కట్టడాలను, పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించారు. చోళ రాజులు పరిపాలించిన 400 ఏళ్ల నాటి పురాతన కట్టడాలు, దేవాలయాలు అక్కడ ఉన్నాయి. ఇటీవల ప్రభుత్వం ప్రతి గ్రామంలో పల్లె, పట్టణ ప్రకృతి వనాలు ఏర్పాటు చేసింది. అందులో భాగంగా ముత్తారం గ్రామ సర్పంచ్ పురాతన



కట్టడం చుట్టూ అందమైన, ఆకర్షణీయమైన పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేశారు. రకరకాల పూల మొక్కలతో ఆ ప్రాంతాన్ని అద్భుతంగా తయారు చేశారు. శనివారం కాల్వశ్రీరాంపూర్ ఎస్సీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయినులు ఎడ్ల విజయలక్ష్మి, కర్ర సమత, చెన్నూరి భారతిలు పాఠశాల పిల్లల్ని తీసుకొని విజ్ఞాన, విహారయాత్రకు తీసుకువెళ్లి అక్కడి ప్రకృతి అందాలను పరిశీలింపచేశారు. ప్రాచీన కాలంలో కట్టిన కోటలు, దేవాలయాలను చూపించారు. చారిత్రక నేపథ్యం కలిగిన కోటలు, అందమైన ప్రదేశాలను చూసి పిల్లలు ఆనందోత్సాహాలతో గంతులు వేశారు. ఈర్ల సమ్మయ్య ప్రత్యేక చొరవ తీసుకొని గత 13 ఏళ్లుగా పాఠశాల పిల్లల్ని వేయి స్తంభాల గుడి, రామప్ప దేవాలయం, లక్నవరం చెరువు వంటి ప్రసిద్ధ యాత్ర స్థలాలకు తన సొంత ఖర్చులతో తీసుకెళుతున్నాడు. పరిశీలన, ప్రత్యక్ష అనుభవం ద్వారా పిల్లలకు విజ్ఞానాన్ని అందిస్తున్నారు. ఆనందోత్సాహాల మధ్య అభ్యసనం జరిగేలా పిల్లల్ని ప్రోత్సహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ఉపాధ్యాయినులు విజయలక్ష్మి, సమత, భారతి, విద్యార్థినీ, విద్యార్థులు వంటవారు దంతనపల్లి విజయ, దంతనపల్లి సుశీల, పలువురు పాల్గొన్నారు.



## దేశవ్యాప్తంగా భారత్ బంద్ ను విజయవంతం చేయాలి

### -భారత్ బంద్ పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పది సంవత్సరాలుగా పరిపాలనలో రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న తరుణంలో ఈ నెల 16వ తేదీన నిర్వహించే దేశవ్యాప్తంగా భారత్ బంద్ లో ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలనీ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న అన్నారు. సెంటినరీ కాలనీ లో కాంట్రాక్టు కార్మికులతో కలిసి భారత్ బంద్ పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఢిల్లీలో సంవత్సర కాలంగా రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని పోరాటాలు నిర్వహించిన రైతాంగం సుమారు 750 మంది రైతులు చనిపోయినప్పటికీ పట్టుదలతో పోరాటం నిర్వహించారని, దీనికి దిగివచ్చిన బిజెపి ప్రభుత్వం ఆ చట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు కాలేదన్నారు. ఇదే తరుణంలో పెట్టుబడుదారులకు కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వ రంగ పరిశ్రమలను దానధత్వం చేస్తూ అందులో పనిచేస్తున్న కార్మిక వర్గాల శ్రమను వారికి దోచి పెట్టే విధంగా 44 కార్మిక చట్టాలను నాలుగు కో డు లు గా తీసుకువచ్చారని అన్నారు. బీజేపీ ప్రభుత్వానికి తగు గుణపాఠం చెప్పాలని ఉద్దేశంతో ఈ నెల 16వ తేదీన దేశవ్యాప్త బంద్, పారిశ్రామిక బంద్ పిలుపు ఇవ్వడం జరిగింది కాబట్టి అందరూ కూడా దీని దృష్టిలో పెట్టుకొని ఈ బంద్ లో పాల్గొనాలని ప్రతి వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు ఎస్.రజిత, ఎస్.ఓదెమ్మ, కనకలక్ష్మి, రాధా, భాగ్య, రాజ్యలక్ష్మి, శాంత, విజయ, రేణుక, వసంత, హారిక, శారద, సరోజన, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామం ప్రశాంత్ నగర్ కు చెందిన హనుమంతు సుబ్బారావు శనివారం రాత్రి 10:00 గంటలకు చనిపోయారు. ఈ విషయం తెలుసుకున్న సింగరేణి కార్మికుడు రెండ్ల కుమారస్వామి అంత్యక్రియల కోసం రూ.5000 లను సుబ్బారావు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.

## ప్రభుత్వ పాఠశాలకు రూ. 5 వేల విరాళం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలకు తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు రూ.5 వేలు విరాళం అందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు నిధులు కావాలని హెచ్.ఎం వేగోళపు సదానందం కోరారు. దీనికి గాను తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు విరాళం అందించారు.

## బంద్ విజయవంతం చేయాలంటూ బైక్ ర్యాలీ

**సూర్య-గోదావరిఖని:**



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న జరగబోయే గ్రామీణ భారత్ బంద్, దేశవ్యాప్త పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలంటూ ఆదివారం పట్టణంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్ టీయు), అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్ టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ.కృష్ణ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ట్రేడ్ యూనియన్లు రైతు సంఘాలను కలుపుకొని సంయుక్తంగా ఈనెల 16న గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని వివరించారు. ప్రధాని మోడీ ప్రభుత్వ రంగ సంస్థల సహజ వనరులను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడాన్ని ప్రజలు, కార్మికులు గమనించాలని కోరారు. వ్యూహాత్మకంగా ఆయా ప్రభుత్వ రంగ సంస్థల్లోని వాటాలను అమ్మేస్తుందని, వివిధ పాలసీల తో లీజు పేరుతో ఒక్కొక్క ప్రభుత్వ రంగ సంస్థను ప్రైవేటు పరం చేస్తూ పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల కష్టార్జితమైన పిఎఫ్, పెన్షన్ నిధులను సైతం ప్రైవేటు సంస్థలకు కట్టబెడుతుందని, తెలంగాణలోని నాలుగు బుక్ బ్లాకులను సింగరేణికి కాకుండా ప్రైవేటు వారికి అప్పగించేందుకు విశ్వ ప్రయత్నం చేసినట్లు ఆరోపించారు. 44 లేబర్ చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చడంతో పాటు రైతు వ్యతిరేక చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని అన్నారు. ఈ విధానాలను వ్యతిరేకిస్తూ జరగబోయే బంద్, సమ్మెలో కార్మికులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కృష్ణ పిలుపునిచ్చారు. ఈ బైక్ ర్యాలీలో ఐఎఫ్ టీయు జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్, ప్రధాన కార్యదర్శి బి.అశోక్, ఉపాధ్యక్షులు చిలుక శంకర్, జిల్లా నాయకులు ఎం.దుర్గయ్య, బి.బుచ్చయ్య, ఎం.కొమరయ్య, కె.లింగమూర్తి, పి.మొండయ్య, ఎండి.యూసఫ్, ఎడ్ల రవికుమార్, ఏ.చంద్రయ్య, రాజయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేరుగు చంద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కొల్లూరి మల్లేష్, రాజ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు

**సూర్య - సుల్తానాబాద్**



శ్రీ వాసవి మాత అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలను పట్టణంలోని ఆర్యవైశ్య భవన్ ఆవరణలోని శ్రీ వాసవి మాత దేవాలయంలో ఆదివారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వేదపండితుడు పారువెల్ల సంతోష్ వేద మంత్రోచ్ఛారణల మధ్య వాసవి కన్యకా పరమేశ్వరి మాతకు పసుపు,, కుంకుమ, పాలతో అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైశ్య సంఘం నాయకులు కొల్లూరి జనార్ధన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చకిలం మారుతి, ఆర్యవైశ్య సంఘం నాయకులు కొమురవెల్లి రామ్మూర్తి, కొమురవెల్లి భాస్కర్, దైత రాజేశం, నగునూరి ప్రసాద్ , అల్లంకి లింగమూర్తి, అక్కినపల్లి సత్యనారాయణ, అయితు రమేష్, సిరిపురం రమేష్, పల్ల అపర్ణ ,బాదం వాణి , శివనాత్రి ప్రసాద్, , యంసాని రమాదేవి, జేశెట్టి సుమ. కొమురవెల్లి సత్యం , రామిడి రవీందర్ తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు .

# సూర్య పెద్దపల్లి

## జాతీయ వైద్య రత్న అవార్డు అందుకున్న డాక్టర్ శరణ్య యాదవ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 7వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ -2024 కార్యక్రమంలో వైద్య రంగంలో ఉంటూ సేవా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్నందుకు గాను ప్రకృతి వైద్య నిపుణురాలు ,లైన్స్ క్లబ్ డైరెక్టర్ డా.శరణ్య యాదవ్ కు జాతీయ వైద్య రత్న అవార్డును బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ అందజేయడం జరిగింది. అనంతరం ముఖ్య అతిథి ఉద్యమ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి వెళ్లాలని, ఇంకా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరుతూ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియాలోని ఆరు రాష్ట్రాల అధ్యక్షులు మరియు తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ బాదే వెంకటేశం పాల్గొన్నారు.

## జ్యోతిష్య వాస్తు పురస్కారం అందుకున్న వీరనారాయణ చారి

**సూర్య - సుల్తానాబాద్**



శ్రీ కృష్ణదేవరాయలు, యోగి వేమన జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ బుక్ ఆఫ్ రికార్డు, తెలుగు సంస్కృతి సాహితీ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో జ్యోతిష్య వాస్తు రంగములో విశిష్ట సేవలు అందించినందుకు గాను సుల్తానాబాద్ పట్టణానికి చెందిన బ్రహ్మశ్రీ చిలుమోజు వీరనారాయణ చార్యులకు జాతీయ పురస్కారం అందించారు. ఆదివారం విజయవాడ లోని శ్రీ కామాక్షి విశ్వబ్రాహ్మణ కళ్యాణమండపంలో నిర్వహించిన జాతీయ పురస్కారాల కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ మాచవరం గౌరీ శంకర్, కోఆర్డినేటర్ బ్రహ్మశ్రీ మాచవరం శ్రీనివాసచార్యులు, బ్రహ్మశ్రీ తోలేటి, శ్రీకాంతాచారి, ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వేమువందనంలు కలిసి చిలుమోజు వీరనారాయణ చారిని ఘనంగా శాలువాతో సత్కరించి అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తనకు జాతీయ పురస్కారం అందించిన తెలుగు సాంస్కృతి సాహితి సేవా ట్రస్ట్ స్వచ్ఛంద సేవ సంస్థ బాధ్యులకు వీరనారాయణ చారి కృతజ్ఞతలు తెలిపారు.



## ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన జడ్పీ చైర్మన్ పుట్ట మధు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం పన్నూరు మెయిన్ రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన విన్నీ ఫ్యామిలీ రెస్టారెంట్ (లాడ్జి, బాంకెట్ హాల్) ను జడ్పీ చైర్మన్ పుట్ట మధు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. స్వయం ఉపాధితో మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని జెడ్పి చైర్మన్ పుట్ట మధు అన్నారు.

## ప్రమాదవశత్తు చెరువులో పడి బర్ల కాపరి గల్లంతు

**సూర్య ముత్తారం**

ముత్తారం మండలంలోని పోతారం గ్రామానికి చెందిన చల్ల లింగయ్య (50) అనే పశువుల కాపరి చెరువులో పడి గల్లంతయ్యాడు. ఆదివారం మధ్యాహ్నం సుమారు ఒంటిగంటకు చెరువు వద్ద మేతకు వెళ్లిన పశువులను చెరువు దాటించే క్రమంలో చెరువు మధ్యలోకి వెళ్లి మునిగి గల్లంతు అయ్యాడని స్థానికులు తెలుపుతున్నారు. గల్లంతైన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికుల సహాయంతో గల్లంతయిన వ్యక్తి కోసం గాలించగా లభ్యం కాలేదు. చీకటి పడడంతో గాలింపు చర్యలు నిలిపివేశారు.

## విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలి...
# సృజనాత్మతను పెంపొందించుకోవాలి..
### - ఆల్ఫోర్స్ కళాశాలల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి - జోష్ నింపిన " ఆల్ఫోర్స్ వార్వెల్"

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

విద్యార్థులు నేటి పోటీ ప్రపంచంలో పోటీ తత్వాన్ని అలవర్చుకుని సృజనాత్మత తో తమ లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకు పోవాలని ఆల్ఫోర్స్ కళాశాలల అధినేత నరేందర్ రెడ్డి విద్యార్థులకు ఉద్బోధించారు. ఆదివారం జగిత్యాలలో నిర్వహించిన ఆల్ ఫోర్స్ జూనియర్ కళాశాలల వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై సంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి చదువుల తల్లి సరస్వతీ దేవికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రారంభించారు. విద్యార్థులు ప్రాథమిక దశ నుండే విజయాల పట్ల ఆతృత ప్రదర్శించాలని మరియు సమాజానికి చేయూతనివ్వాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు విద్యార్థులు నేటి పోటీ ప్రపంచంలో పోటీ తత్వాన్ని అవలంబించుకోవాలని మరియు సృజనాత్మకంగా ఉండాలని తెలుపుతూ తరగతి గదుల్లో నేర్చుకున్న విషయాలను ఉపాధ్యాయులు చూపెట్టిన మార్గాలను అనుసరించుతూ నూతన ఒరవడికి కృషి చేయాలని కోరారు. నేడు ఉపాధ్యాయ ప్రపంచంలో భారతదేశానికి ప్రత్యేకమైన స్థానం ఉన్నదని ఇతర దేశాల సలహాలు ఇవ్వడంతో అగ్రభాగాన ఉన్నదని గుర్తు చేశారు. తల్లిదండ్రులు రాత్రింబవళ్లు కష్టపడి మనకు కావాల్సింది సమకూర్చి సంతృప్తి పరుస్తున్నారని వారి కోరికలకు సహకారం చేసి పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా సరైన మార్గంలో పయనించి ఉత్తేజంతో ముందుకు కొనసాగాలని తెలియజేశారు. కళాశాల విద్య చాలా ఉన్నతమైనదని భావితరాలకు పునాది వేస్తుందని ప్రతి విద్యార్థి ఆదర్శప్రాయంగా కృషి చేస్తూ నిర్దేశించిన లక్ష్యాలను అందుకొని మైలురాళ్లు దాటి విజయానికి నిర్వచనంగా ఉండాలని చెప్పారు. ఎటువంటి ఒత్తిడి లేకుండా ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్షలు అద్భుతంగా రాసి సంచలన విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి ఓ మై ఫ్రెండ్ గుణ మామిడి కొమ్మమీద నాటికలు పలువురు విద్యార్థులు ఆలపించిన స్నేహమేరా జీవితం స్నేహమేరా లోకం, వచ్చిందమ్మా వచ్చింది విజయం వచ్చింది గేయాలు ఆకట్టుకున్నాయి. అధ్యాపకులకు విద్యార్థులు పలు వినోద భరితమైన కార్యక్రమాలను నిర్వహించి తీరు అత్యంత ఆకర్షణీయంగా నిలిచింది. కళాశాల జీవితంలో చక్కటి విద్య సహాయక సహకారాలు అందించినందుకు గాను డాక్టర్ వి నరేందర్ రెడ్డి ని విద్యార్థులు ఘనంగా సన్మానించి గురుభక్తిని చాటారు. తోటి అధ్యాపకులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.







## శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణానికి హాజరైన సింగిల్ విండో అధ్యక్షులు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం మామిడాల పల్లి గ్రామంలో 12వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భూ నీల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ కళ్యాణానికి సింగిల్ విండో అధ్యక్షులు మావురపు విజయభాస్కర్ రెడ్డి విచ్చేయగా వేదపండితులు నమిలికొండ రమణచార్యులు ఘన స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## నిధులు కేటాయించాలని ఎమ్మెల్సీ కి వినతి పత్రం

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం జూపాక గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్సీ కోట నుంచి నిధులు కేటాయించాలని కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కు వినతి పత్రం అందజేశారు. మొదటిసారిగా హుజురాబాద్ కు వచ్చిన బల్మూరి వెంకట్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. హుజురాబాద్ – జూపాక ప్రధాన రహదారిపై ఉన్న బ్రిడ్జి నిర్మాణం కోసం, జూపాక బస్టాండ్ నుండి హైస్కూల్ వరకు సిసి రోడ్డు, ఓపెన్ జిమ్, మినీ లైబ్రరీ కోసం నిధులు కేటాయించాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇల్లందుల శ్రీనివాస్, మారేపల్లి ప్రసాద్, హరీష్, శ్యాం ప్రసాద్, చందు, భరత్, గిన్నారపు అక్షయ్, చక్రి, గిన్నారపు మహేందర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ వెంకట్ కు ఘన స్వాగతం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



ఎమ్మెల్సీ అయిన తర్వాత మొదటిసారిగా హుజురాబాద్ పర్యటనకు వచ్చిన డాక్టర్ బల్మూరి వెంకట్ కు ఆదివారం హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలో ఘన స్వాగతం పలికారు. హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ఎమ్మెల్సీ వెంకట్ కు శాలువాను కప్పి సత్కరించారు. యువ నాయకుడు వెంకట్ కు పదవి రావడం హర్షణీయమని అన్నారు. ఈ సందర్భంగా తన ఇంట్లో ఎమ్మెల్సీ వెంకట్ కు అల్పాహారం ఏర్పాటు చేశారు. అనంతరం హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లంతకుంట మండలాల పర్యటనకు కలిసి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, కొల్లూరు కిరణ్, కర్ర భగవాన్ రెడ్డి, పుష్పలత, గుడిపాటి సరిత, జైపాల్ రెడ్డి, కాజీపేట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీపీ

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండలంలోని బూజునూర్ గ్రామంలో దుంద్ర అంజలి శ్రీకాంత్ యాదవ్ ల వివాహ మహోత్సవానికి ఎంపీపీ సరిగొమ్ముల పావని వెంకటేష్ దంపతులు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ ఎగ్గటి జగన్, మాజీ ఉప సర్పంచ్ బూసవేన మల్లయ్య,బూర్గుల ఐలయ్య, మచర్ల కిరణ్, హరీష్, అఖిలేష్ , కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బ్లేడుతో గొంతుపై గీరుకొని బెదిరించే ప్రయత్నం చేసిన వ్యక్తి
### - చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలింపు..

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం రామన్నపేట గ్రామానికి చెందిన శ్వేత అను ఆమెకు 2021 సంవత్సరంలో సామా కళాధర్ గ్రామం ముస్కాన్ పేట, ఇల్లంతకుంట మండలం అను అతనితో వివాహం జరిగినది. వీరిద్దరికీ గత సంవత్సరం నర నుండి గొడవలు కాగా శ్వేత విడాకులు కావాలని కళాధర్ ను కోరగా అతను విడాకులు ఇవ్వను అంటూ ఆదివారం ఉదయం 6:30 గంటలకు శ్వేత ఇంటికి వెళ్లి వాళ్లను భయభ్రాంతులకు గురిచేసి చంపుతానని దాడి చేసి, బ్లేడుతో తానే గొంతు కోసుకుంటానని బ్లేడుతో గొంతుపై గీరుకొని బెదిరించే ప్రయత్నం చేయగా గ్రామస్తులు ఆపి పోలీసువారికి సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి వెళ్లి అతన్ని 108 వాహనంలో చికిత్స నిమిత్తం సిరిసిల్ల ఆస్పత్రికి తరలించరు.

## మోటార్ సైకిల్ అదుపుతప్పి వ్యక్తి మృతి

**సూర్య, ఇల్లందకుంట**



మోటార్ సైకిల్ అదుపుతప్పి వ్యక్తి మృతి చెందిన సంఘటన సిరిసేడు గ్రామ శివారులో జరిగింది. వివరాల్లోకి వెళితే చర్లపల్లి స్వగ్రామం నడికూడ మండలం కు చెందిన గట్టు రాజు అనునతడు శనివారం రోజు సిరిసేడు గ్రామంలో గల తన బంధువుల ఇంటికి వచ్చి తిరిగి తన మోటార్ సైకిల్ పై తన స్వగ్రామం చర్లపల్లికి వెళుతుండగా సిరిసేడు గ్రామ శివారుకు చేరుకునే సరికి తన మోటార్ సైకిల్ ను అతి వేగంగా అజాగ్రత్తగా నడపడం వలన మోటార్ సైకిల్ అదుపుతప్పి తనకు తానుగా కిందపడడం వల్ల తలకు బలమైన గాయాలై చనిపోయినాడని మృతుని కుమారుడైన గట్టు భరత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇల్లందకుంట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## తెలంగాణ ప్రభుత్వ పాలిటెక్నిక్ అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఆదివారం తెలంగాణ పాలిటెక్నిక్ అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అడ్ హక్ కమిటీ ఎన్నిక TNGO సెంట్రల్ ఆఫీస్, నాంపల్లి, హైదరాబాద్‌లో జరిగినది. సమావేశానికి TNGOS హైదరాబాద్ నగర అధ్యక్షుడు శ్రీ కస్తూరి వెంకటేశ్వర్లు హాజరు అయినారు. ఆదివారం జరిగిన TPASA తెలంగాణ ప్రభుత్వ పాలిటెక్నిక్ అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ అసోసియేషన్ అడ్ హక్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడిగా K. ఈశ్వర్ ప్రసాద్ , జనరల్ సెక్రెటరీగా హనీఫ్ అహ్మద్, కోశాధికారిగా గోలి సంతోష్ కుమార్ ,సమావేశానికి ఏడు జోన్ లలో ఉన్న అన్ని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల నుండి హాజరైన అందరు సభ్యుల అంగీకారంతో ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఈ సమావేశానికి ఎలక్షన్ ఆఫీసర్స్‌గా పి. విశ్వప్రసాద్ , ఎం. క్రిష్ణ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడిగా ఎన్నికైనఈశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ మా సంఘం ఉద్యోగుల సమస్యలని అధికారుల దృష్టికి తీస్కొని వెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తాం అని తెలిపారు. ఈ ఎన్నికకు సహకరించిన TNGOS రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్‌కీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సమావేశానికి హాజరైన సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో ఎం.ఎల్లారెడ్డి, ఆఫీస్ సూపరింటెండెంట్ , గవర్నమెంట్ పాలిటెక్నిక్ ఊమెన్ సిద్దిపేట, శ్రీ పిట్ల స్వామి, ఆఫీస్ సూపరింటెండెంట్, గవర్నమెంట్ పాలిటెక్నిక్, సిద్దిపేట, శ్రీ కర్నె వెంకటేశం, హాస్టల్ మేనేజర్, హుస్నాబాద్, శ్రీ వై నాగరాజు, సీనియర్ అసిస్టెంట్, గవర్నమెంట్ పాలిటెక్నిక్, నాగార్జున సాగర్, Ch. మంజూ శ్రీ, సీనియర్ అసిస్టెంట్, గవర్నమెంట్ పాలిటెక్నిక్, కొత్తగూడెం, శ్రుతి, సీనియర్ అసిస్టెంట్, గవ్నమెంట్ పాలిటెక్నిక్, చేర్యాల, ఇతర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల నాన్ గెజిటెడ్ అధికారులు హాజరు అయ్యారు.

## మతిస్థిమితం లేని కొడుకు ఆచూకీకై తల్లి ఎదురుచూపు

**సూర్య, ఇల్లందకుంట**



టేకుర్తి గ్రామానికి చెందిన కన్నూరి అనిల్ (24)అనునతడు గత కొంతకాలంగా మతిస్థిమితం సరిగా లేనందు వల్ల అప్పుడప్పుడు తన ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి వచ్చేవడని,ఈ క్రమంలో ఈ నెల 3న ఇంట్లో నుండి బయటకు వెళ్లి ఇప్పటివరకు తిరిగి రాలేదని అతడి ఆచూకీ గురించి వెతికి నప్పటికీ ఆచూకీ తెలియలేదని. అతని ఆచూకీ కనుక్కోమని అతని తల్లి కన్నూరి గౌరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## మంత్రి సీతక్క కు శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు

**సూర్య, వీణవంక**

ములుగు ఎమ్మెల్యే మంత్రి సీతక్క ఆదివారం వరంగల్ నుండి ఆదిలాబాద్ లోని నాగోబా జాతరకు హాజరయ్యేందుకు వెళ్తున్న క్రమంలో హుజురాబాద్ లోని సింగాపూర్ లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ నివాసంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కాసేపు గడిపారు. మొదటి సారిగా హుజురాబాద్ నియోజకవర్గానికి వచ్చిన మంత్రి సీతక్కను హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ శుభాకాంక్షలు తెలిపి, పుష్ప గుచ్చం ఇచ్చి శాలువా కప్పి సన్మానించారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ సర్పంచులు మేకల ఎల్లారెడ్డి, పంజాల అనూష సతీష్ గౌడ్, పోతరవేన సతీష్ యాదవ్ తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా పోచమ్మకు చలి బోనాలు

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంతో పాటు మానాల గ్రామంలో మహిళలు ఆదివారం చలి బోనాలు తీసుకెళ్ళి పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించి పోచమ్మకు చలి బోనాల నైవేద్యం సమర్పించారు. ఇంటి నుండి మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని పోచమ్మ ఆలయానికి వెళ్ళి నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా మహిళలు, గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి ఆపదలు వాటిల్లకుండా చూడాలంటూ మాఘ అమావాస్య తరువాత వచ్చే బుధ, ఆదివారం చలి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. పోచమ్మకు చలి బోనాలు సమర్పించి తరువాతే ఎలాంటి శుభకార్యామైన



నిర్వహించుకుంటమన్నారు. ఒక్క రోజు ముందు రాత్రీ బోనాలు వండి మరుసటి రోజు ఉదయాన్నే గ్రామంలోని గ్రామ దేవతలైన పోచమ్మ లకు వర్షాలు సంమృద్ధిగా కురిసి పడి, పశు సంపదతో ఎలాంటి ఆపదలు వాటిల్లకుండా పిల్లలు, గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ నైవేద్యం, ఓడి బియ్యం సమర్పించడం ఆనవాయితీగా జరుగుతుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, మహిళలతో పాటు పాల్గొన్నారు.

## దాచారం రైతుల పంటలకు కాలువ త్రవ్వేలా చర్యలు చేపట్టాలి.

**- యువజన సంఘాల నాయకులు డిమాండ్.**

**సూర్య. ఇల్లంతకుంట**



మండలం లోని దాచారం గ్రామ రైతుల పంట పొలాలు ఎండిపోతున్న ప్రభుత్వ భూమిలో కాలువ నిర్మాణ పనులు చేపట్టి పంటలను కాపాడాలని మండల యువజన సంఘాల అధ్యక్షులు బెంద్రం తిరుపతి రెడ్డి, నాయకులు, రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత మూడు రోజుల క్రితం కాలువ నిర్మాణం చేపట్టాలని, పనులు అడ్డుకున్నావారిపై చర్యలు తీసుకోవాలని నాయబ్ తహసీల్దార్ కు వినతిపత్రాన్ని అందజేశారు.ఆదివారం నాటికి కూడా ప్రభుత్వం స్పందించక పోవడంతో యువజన సంఘాల నాయకులు, రైతుల తో కలిసిఆదివారం దాచారం గ్రామ శివారులోగల ప్రభుత్వ భూమిలో కాలువ పనులు తీస్తుండగా విఠలాపూర్ లో పోలీసులు అడ్డుకోవడం సరైంది కాదని, ప్రభుత్వం మాట నిలుపుకోవాలన్నారు. కాలువ ద్వారా సాగు నీరు వస్తే దాచారం మరో ఎనమిది గ్రామాల రైతుల పంట పొలాలకు నీళ్లు అంది పంటలు పండుతాయాన్నారు.కార్యక్రమంలో నాయకులు రైతులు మామిడి హరీష్,గజ్జలశ్రీనివాస్, దండవేణిరజినీకాంత్, రైతులున్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శ

**సూర్య ఎండపల్లి**



వెల్గటూర్ మండలంలోని జగదేవ్ పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త హరీష్, తండ్రి గుండెపోటుతో ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న ,ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం రోజున హరీష్, కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వనిత వనిత కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శ జగదేవ్ పేట గ్రామానికి చెందిన వనిత గుండెపోటుతో ఇటీవల మృతి చెందగా అ కుటుంబాన్ని అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఓదార్చి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతిని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి,గ్రామ శాక అధ్యక్షులు తిరుపతి,ధర్మపురి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాందేని మొగిలి, వెంకట స్వామి,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంభానికి ఆది సాయం

**సూర్య మేడిపల్లి/బీమారం**

ఇటీవల అనారోగ్యం తో మృతిచెందిన బీమారం మండల కేంద్రానికి చెందిన యువకుడు దయ్యి సురేష్ కుటుంభం ఆర్థిక పరిస్థితిని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రెసిడెంట్ భక్కురి నరేష్ వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుక వెళ్లగా సానుకూలంగా స్పందించిన ఆది శ్రీనివాస్ ఫోన్లో నే భాదిత కుటుంబాన్నీ పరామర్శించి కుటుంభానికి అండగా ఉంటానని,ప్రభుత్వ పరంగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు.తక్షణ సహాయంగా కుటుంభానికి సరిపడే నిత్యావసరాల సరకులు పంపించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ గౌడ్,చెక్కపెల్లి సంజీవ్,సత్యనారాయణ,ద్యావనపల్లి అనిల్,కొత్తూరు లక్ష్మణ్,కొత్తపల్లి రమేష్,పల్లి వంశీ యువకులు పాల్గొన్నారు.



## నిరుపేద యువతకి అండగా నిలిచిన యూత్ సభ్యులు.

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామానికి చెందిన నిరుపేద యువతి గాయత్రి వివాహానికి ఉషోదయ యూత్ సభ్యులు రూ.12,500 మరియు 25 కేజీల రైస్ బ్యాగ్,బంగారు ముక్కుపుడక ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఉషోద యూత్ వారిని గ్రామస్తులు అభినందించారు.



## దేవాలయానికి రూ.4 లక్షల విరాళం అందజేత

**-సన్మానించిన గ్రామస్థులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామ నివాసి యాట సరోజన-గట్టయ్య గ్రామంలోని పోచమ్మ దేవాలయం లోపల గ్రానైట్ మరియు దేవాలయం చుట్టూ గ్రానెట్ నిర్మాణం కొరకు రూ.4 లక్షలు విరాళం అందజేశారు. యాట గట్టయ్య 20 సంవత్సరాల క్రితం ఉద్యోగ రీత్యా సౌదీ అరేబియా కీ వెళ్లడం జరిగింది. యాట గట్టయ్య డిసెంబర్ లో సౌదీ అరేబియాలో పదవీ విరమణ పొంది స్వగ్రామం వచ్చిన సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ గంట పద్మ వెంకటరమణరెడ్డి పోచమ్మ దేవాలయం ఆవరణలో వారిని ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. వారికి భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆ భగవంతుని కోరుకొవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య, మాజీ వార్డ్ సభ్యులు మంథని రవీందర్, యాట భూమేష్, ముల్కల శారదఓదెలు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.

## పిల్లల కిడ్నాప్ వదంతులు నమ్మవద్దు.

**- రాయికల్ ఎస్సై అజయ్**

**సూర్య, రాయికల్**

గ్రామాల్లో పిల్లల కిడ్నాప్ వదంతులు నమ్మవద్దు అని రాయికల్ ఎస్సై అజయ్ తెలిపారు.రాయికల్ మండలంలోని మైత పూర్ గ్రామంలో ఓ చిన్నారి బాలుడి కిడ్నాప్ యత్నం జరిగింది అని వదంతులు రావడం తో మైతాపూర్ గ్రామా నికి వెళ్లి చుట్టు ప్రక్కల ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించి, ప్రజలతో మాట్లా డటం జరిగిందని,అనుమానస్పద వ్యక్తులు కానీ,వాహనాలు కానీ ఆ ప్రాంతంలో తిరగలేదు అని,ప్రజలు ఎవ్వరూ కూడా ఎలాంటి భయాందో ళనకు గురి కాకూడదని ఆయన అన్నారు.ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పద ంగా కనిపిస్తే 100 డయల్ కు సమాచారం ఇవ్వగలరు అని ఆయన అన్నారు.

## గృహజ్యోతి దరఖాస్తు వివరాలపై సర్వే

**సూర్య జగిత్యాల టౌన్**



ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల నుంచి స్వీకరించిన గృహజ్యోతి పథకం ద్వారా స్వీకరించిన దరఖాస్తులపై సర్వే నిర్వహించారు. ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రం లోని 20 వ వార్డు లో విద్యుత్ అధికారులు ఇంటింటికి తిరుగుతూ ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న గృహజ్యోతి లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్ లో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో లైన్ మెన్ రాజలింగు, జూనియర్ లైన్ మెన్ ప్రభాకర్ పాల్గొన్నారు.




## అంబులెన్సులోనే పండంటి బిడ్డకు జన్మనిచ్చిన ఒడిశా మహిళ

**సూర్య చందుర్తి**



ఒడిశా రాష్ట్రం నుండి బతుకుదెరువు కోసము చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి వచ్చి ఓ ఇటికబట్టిలో పనిచేస్తున్న సంచల అనే గర్భిణికి ఆదివారం రోజున పురిటి నొప్పులు రావడంతో స్థానికులు బండపల్లి ఆశ వర్కర్ రమ కు సమాచారం ఇవ్వడంతో ఆశా వర్కర్ 108 కు కాల్ చేసి అంబులెన్స్ లో మహిళను ప్రసవం కోసం వేములవాడ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే మహిళా ప్రసవించి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది పురుడు పోసిన రమా ను బండపల్లి స్థానికులు అలాగే మండల వైద్యాధికారి అభినందించారు ప్రసవ అనంతరము అదే అంబులెన్స్ లో చందుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తల్లి బిడ్డలను చేర్చి పరీక్షలు నిర్వహించి తల్లి బిడ్డలు క్షేమమని వైద్యులు తెలిపారు

## శుభకార్యాలయలకు హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలోని పలు శుభకార్యాలయలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం హాజరైయ్యారు. మండల కేంద్రానికి చెందిన పూదరి మహిపాల్, అల్లూరి రవిల నూతన గృహప్రవేశాల సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై వారి కుటుంబ సభ్యులకు శుభాకంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తర్రె మనోహర్, సామ మెహన్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్, మాడిశెట్టి అభిలాష్, ఇప్ప మహేష్, సనుగుల గంగాధర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెరుల హక్కులను సాధించుకుందాం

**సూర్య సిరిసిల్ల టౌన్**



తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా ఉపాధ్యక్షులు దండ్ల వంశీకృష్ణ అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పల్లపు లక్ష్మణ్ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచిందని,ప్రభుత్వాలు పాలకులు మారుతున్న వడ్డెర్ల బతుకులో ఎలాంటి మార్పు రావడం లేదని అన్నారు.వడ్డెర్ల జీవితాల్లో మార్పు రావాలంటే ఈ అసెంబ్లీ సమావేశాల్లో వడ్డెర కులాన్ని బీసీ నుండి తొలగించి ఎస్టిలో జాబితాలో చేర్పించలని కేంద్ర ప్రభుత్వానికి తీర్మానం పంపించాలని అన్నారు. చదువుకునే వడ్డెర విద్యార్థిని విద్యార్థులకు గురుకుల పాఠశాలలో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని,వడ్డెర కార్మికులు వృత్తిలో ప్రమాద వశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి 20 లక్షల ఎక్స్ గ్రేషియా,వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల బడ్జెట్ కేటాయించాలని అన్నారు. వడ్డెర కాంట్రాక్టర్లకు ప్రభుత్వ పనుల్లో 20 శాతం ఈఎండి లేకుండా పనులు కేటాయించి బండ క్వారీలపై వడ్డెర్లకు పూర్తి హక్కు కల్పించాలని కోరారు.వడ్డెర జనాభా ప్రాతిపాదికన రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు యాపకాయల సంతోష్,జిల్లా కార్యదర్శి శివరాత్రి అయిలయ్య పాల్గొన్నారు.

## పండిత్ దీన్ దయాల్ కు ఘన నివాళి

**సూర్య -కోరుట్ల**



పండిత్ దీన్ దయాల్ వర్ధంతి సందర్భంగా కోరుట్ల పట్టణంలోని మాదాపూర్ రోడ్డులో ఉన్న దీన్ దయాల్ ఉపాధ్యాయ విగ్రహానికి ఆదివారం బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు మోర పెల్లి సత్యనారాయణ పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పీసరి నరసయ్య, ఇందూరి తిరుమల వాసు, గజ్జల్లి రాజేంద్రప్రసాద్, కైరం కొండ రాజేశం, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కలాల సాయి చందు ,గిన్నెల అశోక్ ,సాడికే మహేష్ ,ఎర్ర రాజేందర్, బండారు వెంకటి, తోట దుర్గాప్రసాద్ ,చాంద్ పాషా, ఏపూరి అశోక్ ,ఇందూరి వేణు పాల్గొన్నారు.

# చిన్నారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేస్తా

## -శస్త్ర చికిత్సకు అయ్యే ఖర్చులను ప్రభుత్వం నుండి ఇప్పిస్తా - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన చిలివెరి నరేష్ శరణ్య దంపతుల నాలుగు నెలల పాప పుట్టుకతోనే గుండె కు సంబందించిన వ్యాధి తో బాధపడుతుంది. ఈ సంధర్భంగా పాపను హైదారాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రి కి చికిత్స కొరకు తీసుకవెళ్లగ వైద్యులు పరీక్షించి దాదాపు గా ఎనమిది లక్షల రూపాయల ఖర్చు అవుతుందని తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన నరేష్ చేసేది ఏమి లేక దాతల సహకారం కోరగా కొంత మంది యువకులు ముందుకు వచ్చి వారి స్థాయిలో సహకారం అందించిన విశయం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదివారం రోజు స్వయంగా వారి ఇంటికి వెళ్లి పాప తల్లితండ్రులతో కుటుంబ సభ్యులతో ప్రత్యేకంగ మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా వారి అవేదనను చూసిన ఎమ్మెల్యే వెంటనే స్పందించి వ్యక్తిగతంగా లక్షరూపాయలు ఇస్తానని చెప్పారు. చికిత్స కోసం కావాల్సిన మిగత రూపాయలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొ ప్రత్యేకంగ మాట్లాడి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఇప్పిస్థా అని వారికి భరోస ఇచ్చారు. మీరు అధైరపడకండి అన్ని విధాలుగా అండగా ఉంటానని పాప



కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలివేరి నారాయణగౌడ్, ఎంపీటీసీ రాజేశ్వరీ,మల్లిఖార్జున్ రెడ్డి, జీవన్ రెడ్డి, జితేందర్ రెడ్డి, వినోద్,తదితరులు పాల్గొన్నారు.



# సొంత వ్యాపారంలో ఎదగాలి

## -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**

యువత సొంత వ్యాపారాలు నిర్వహిస్తూ ఉన్నత స్థానాలకు చేరాలని ప్రభుత్వ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం ఎస్ఆర్ఆర్ గ్రాండ్ హెూటల్ ప్రారంభించారు. మరో కార్యక్రమంలో టీ ఎఫ్ సీ హెూటల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆది శ్రీనివాస్ ను సన్మానించారు. కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 12 మంది ఎస్సైలను బదిలీ

**సూర్య-గోదావరిఖని**




రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఆయా పోలీస్ స్టేషన్ లలో పనిచేస్తున్న 12 మంది ఎస్సైలను బదిలీ చేస్తూ ఆదివారం మల్టీ జోన్ ఐజి, రామగుండం కమిషనరేట్ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి ఉత్తర్వులు జారీ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని కాళేశ్వరం పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న జె.లక్ష్మణ్ రావును పెద్దపల్లి పోలీస్ స్టేషన్ కు , పెద్దపల్లి లో పనిచేస్తున్న మహేందర్ ను ములుగు జిల్లా విఆర్ కు, సుల్తానాబాద్ ఎస్సై-2 గా ఉన్న జి.అశోక్ రెడ్డిని పొత్కపల్లి పోలీస్ స్టేషన్ కు, ఇక్కడ ఉన్న ఎన్.శ్రీధర్ ను జూలపల్లి పోలీస్ స్టేషన్ కు, జూలపల్లి లో విధులు నిర్వర్తిస్తున్న ఎ.వెంకట కృష్ణ ను రామగుండం కమిషనరేట్ విఆర్ కు బదిలీ అయ్యారు. అదేవిధంగా ములుగు విఆర్ లో ఉన్న ఓంకార్ యాదవ్ ను కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ కు, ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న టి.శ్రీనివాస్ ను రామగుండం కమిషనరేట్ విఆర్ కు, తాండూర్ ఎస్సైగా ఉన్న రాజశేఖర్ ను మందమర్రి ఎస్సై-2 గా, ఇక్కడ ఉన్న ఎ.రాజేందర్ ను కొటపల్లి పోలీస్ స్టేషన్ కు, కోటపల్లి ఎస్సై జి.సురేష్ ను రామగుండం కమిషనరేట్ విఆర్ కు, కమాన్ పూర్ ఎస్సై బెతీ రాములు ను భీమారం పోలీస్ స్టేషన్ కు, ఇక్కడ పనిచేస్తున్న రాజ్య వర్ధన్ ను రామగుండం కమిషనరేట్ వీఆర్ కు ఇంచార్జ్ కమిషనర్ బదిలీ చేశారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నోలో రాష్ట్ర స్థాయి కరాటే పోటిలు ప్రారంభం,

**సూర్య,కరీంనగర్ రూరల్**



స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఆదివారం ఒకినావ మార్షల్ ఆర్ట్స్ ఆకాడామి వారి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపినయన్షిప్ పోటిలు ప్రారంభమయ్యాయి, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టౌన్ ఎసిపి కరీంనగర్ గోపతి నరేందర్,కరాటే చీఫ్ ఇన్స్టక్టర్ వసంత్ కుమార్,ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి నరేందర్ రెడ్డి హాజరయ్యారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే చాలా పురాతనమైనదని ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక క్రీడగా గుర్తింపు పొందినదని తెలిపారు, విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తిని కల్గించడమే కాకుండా అందులో పాల్గొని ఘనవిజయాల వైపు పయనించే విధంగా చేయూతనివ్వాలని సూచించారు. క్రీడ అనేది విద్యతో సమానమని మరియు చాలా ప్రభావం చూపుతుందని చెప్పారు. కరాటేలో చాలా పద్దతులు ఉంటాయని వాటన్నింటిలో పట్టు సాధించినట్లయితే విజయం మనకు లభిస్తుందని పేర్కొన్నారు,సూమారు 500 మందికి పైగా క్రీడాకారులకు పోటీలను నిర్వహించి బంగారు, రజతం క్యాంసం పతకాలతో విజేతలను సత్కరించడం జరిగినదని తెలిపారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



# మంత్రి సీతక్క కు శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు

**సూర్య, వీణవంక**

ములుగు ఎమ్మెల్యే మంత్రి సీతక్క ఆదివారం వరంగల్ నుండి ఆదిలాబాద్ లోని నాగోబా జాతరకు హాజర య్యేందుకు వెళ్తున్న క్రమంలో హుజురాబాద్ లోని సింగాపూర్ లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ నివాసంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కాసేపు గడిపారు. మొదటి సారిగా హుజురాబాద్ నియోజకవర్గానికి వచ్చిన మంత్రి సీతక్కను హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ శుభాకాంక్షలు తెలిపి, పుష్ప గుచ్చం ఇచ్చి శాలువా కప్పి సన్మానించారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ సర్పంచులు మేకల ఎల్లారెడ్డి, పంజాల అనూష సతీష్ గౌడ్, పోతరవేన సతీష్ యాదవ్ తో పాటు నాయకులు,



కార్యకర్తలు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకుందాం

## - ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

**సూర్య, వీణవంక:**

హుజురాబాద్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అన్ని విధాల అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తెలిపారు. ఎమ్మెల్సీగా ఎన్నికైన బల్మూరి వెంకట్ మొదటిసారిగా నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్యాం సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకట్ వీణవంక మండల కేంద్రంలోని శివాలయం, వెంకటేశ్వర స్వామి ఆలయాలను దర్శించుకోగా ఆలయ పూజారులు ఆయనకు స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతులతో ఆయనను దీవించారు. ఈ సందర్భంగా బల్మూరి వెంకట్ మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ గా ఉన్నప్పుడు ఇక్కడి ప్రజలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు నన్ను ఎంతో అభిమానించారని, ఆ అభిమానాన్ని మరవకుండా నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని పేర్కొన్నారు. ఏ సమస్య అయినా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ కి తెలియజేస్తే సమస్యలు పరిష్కారించేందుకు కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్మిడి రాకేష్ రెడ్డి, రఘుపాల్ రెడ్డి, పంజాల సతీష్ గౌడ్, నల్ల కొండల్ రెడ్డి, గంగాడి రాజిరెడ్డి, మేక ఎల్లారెడ్డి, యాదగిరి, అనిల్ రెడ్డి, అడిగొప్పల సంపత్, జడల శ్రీకాంత్, ఇలవేణి సదయ్య, రాకేష్, సతీష్, సింగిరెడ్డి సమ్మిరెడ్డి, గిరిజన సాయిలు, పోరెడ్డి తిరుపతి రెడ్డి, కాసం శ్రీనివాస్, శ్రీపతి రెడ్డి, గట్టయ్య, రామకృష్ణ గౌడ్, శీలం సురేందర్ రెడ్డి, వంగల కొండల్ రెడ్డి, అన్వర్ పాషా తదితరులు పాల్గొన్నారు.



